

సనత్‌నగర్ రౌండ్ టేబుల్ పాఠశాలలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్న సాధూరాం కంటి ఆసుపత్రి వైద్యులు

కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ప్రశంసనీయం

అమీర్‌పేట, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో భాగంగా లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నిర్వాహకులు ఉచితంగా కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని సనత్‌నగర్ కార్పొరేటర్ లక్ష్మీ బాల్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని రౌండ్ టేబుల్ పాఠశాలలో బుధవారం సాధూరాం కంటి ఆసుపత్రి సౌజన్యంతో లైన్స్‌క్లబ్ జోన్-1 చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ లక్ష్మీ బాల్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. నగరంలో ప్రతి రోజూ పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం కారణంగా వయస్సుతో సంబంధం లేకుండా కంటి జబ్బులు విస్తరిస్తున్నాయని, వీటిని ఆదిలోనే అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్యాంపులో 306 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు, 51 మందికి కళ్ల అద్దాలను అందజేశారు. మరో ఏడుగురు విద్యార్థులకు ఆపరేషన్ అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో లైన్స్ 320ఎ జిల్లా గవర్నర్ డాక్టర్ కోటేశ్వర్ రావు, ఉమా శంకర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ తన్వీర్, రాజు, కైలాష్, పవన్ కుమార్, రజనీ, సునీతా, బన్సాల్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు చలికోట్లను అందజేసిన ఐటీ ఉద్యోగులు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చలికోట్ల పంపిణీ

బోరబండ, డిసెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రభాత్‌నగర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు 600 మందికి ఐటీ ఉద్యోగులు చలికోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ మండల ప్రైమరీ ఉపవిద్యాశాఖధికారి శ్రావన్‌కుమార్ మాట్లాడుతూ, సర్కార్ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యారులను దాతలు పలు విధాలుగా ఆదుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



నగర గ్రంథాలయ చైర్మన్ ఉపేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న శ్రీనివాస్

నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు అభినందనలు

బోరబండ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డిని హైదరాబాద్ నగర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం యూనిట్ సంయుక్త ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బందితో కలిసి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రహమత్ నగర్ గ్రంథాలయంలో పాఠకులకు అందిస్తున్న వివిధ పుస్తకాలు, నవలలు, పోటీ పరీక్షలకు తయారవుతున్న విద్యార్థులకు అందుబాటులో ఉంచిన పుస్తకాల గురించి చైర్మన్‌కు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది హరిబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మధురానగర్‌లో టీటీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న బక్కని నరసింహులు

క్షేత్రస్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేస్తాం

పంజాగుట్ట, డిసెంబరు11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు అన్నారు. బుధవారం వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీలో టీటీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నగరంలో మౌలిక వసతులు కల్పించింది, విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. అంచనాలకు మించి సభ్యత్వ నమోదు చేపడతామని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సీహెచ్ విజయశ్రీ, జి.రాజా చౌదరి, మల్లికార్జుననాయుడు, దొడ్డపనేని సతీష్, చంద్రశేఖర్, ఆర్‌సీ నాయుడు, కరీముల్లా, భార్గవ్, శ్రీను, ప్రశాంత్, నాగరాజు పాల్గొన్నారు.

'నేషనల్ హ్యూమన్ రైట్స్' సంస్థ జిల్లా అధ్యక్షుడిగా గఫార్



పంజాగుట్ట,డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి): నేషనల్ హ్యూమన్ రైట్స్, క్రైమ్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌హెచ్ ఆర్‌సీసీబీ)ఎన్జీఓ సంస్థ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వెంగళరావునగర్‌కు చెందిన ఎండీ అబ్దుల్ గఫార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షుడు రణధీర్ కుమార్ ఆయనను సంస్థ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో మానవ హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు అబ్దుల్ గఫార్ తెలిపారు.

బాలికపై లైంగిక దాడి: కేసు నమోదు

బంజారాహిల్స్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో మైనర్‌పై లైంగిక దాడి చేసిన యువకుడిపై కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ పోలీసుస్టేషన్ పరిధిలో నివాసముండే దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె (15) పదో తరగతి చదువుతోంది. కాగా ఇంటి యజమాని కుమారుడు హబీబ్ ప్రేమిస్తున్నానంటూ బాలికు మాయమాటలు చెప్పి ఆమె చుట్టు తిరిగేవాడు. ఈ విషయం తెలుసుకున్న హబీబ్ తల్లి హెచ్చరించింది. దీంతో కొద్ది రోజులు బాలికకు దూరంగా ఉన్న అతను వారం నుంచి తిరిగి మాట్లాడం మొదలు పెట్టాడు. ఈ నెల 10వ తేదీన తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికను గదిలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇది గమనించిన బాలిక తల్లి హబీబ్‌ను నిలదీసేలోగా పారిపోయాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి పడి యువకుడి మృతి



లింగమూర్తి మృతదేహం

అడ్డగుట్ట, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ కదిలే రైలులో నుంచి పడిపోయిన ఓ యువకుడు మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. కానిస్టేబుల్ శ్రీనివాస్, రైల్వేపోలీసుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా జగన్నాథపురానికి చెందిన లింగమూర్తి(26) ఈనెల పదో తేదీన విశాఖపట్నం నుంచి ముంబై వెళ్తున్న ట్రైన్‌లో ప్రయాణిస్తున్నాడు. 12:40 గంటల సమయంలో రైలు మౌలాలీ స్టేషన్ రెండో ప్లాట్‌ఫామ్‌కు వచ్చింది. డోర్ వద్ద నిల్చున్న లింగమూర్తి ట్రైన్ కుదుపునకు ప్లాట్‌ఫామ్, పట్టాలమధ్య పడిపోయాడు. తీవ్రగాయాలైన లింగమూర్తిని 108లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరోసారి ఠాణాల ప్రక్షాళన!

- గతేడాది ఏర్పడిన స్టేషన్ల పరిధులు సరిగ్గా లేవని యోచన
- పశ్చిమ మండలంలో మరో కొత్త ఠాణాకు ప్రతిపాదన
- ఫిలింనగర్, మధురానగర్ ఠాణాల పరిధిలోకి కొత్త ప్రాంతాలు



బంజారాహిల్స్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): పోలీసుల సేవలు ప్రజలకు చేరువలోకి తీసుకువచ్చేందుకు పోలీసు శాఖ సుమారు ఆరు నెలల పాటు కసరత్తు చేసి కొత్త స్టేషన్లను ఏర్పాటు చేసింది. పశ్చిమ మండలం పరిధిలో ఫిలింనగర్, మధురానగర్, బోరబండ, మాసబ్‌ట్యాంక్, ఖైరతాబాద్ కొత్త ఠాణాలు వచ్చాయి. పెద్ద ఠాణాలైన బంజారాహిల్స్, సైఫాబాద్, పంజాగుట్ట, సంజీవరెడ్డినగర్, జూబ్లీహిల్స్ ఠాణాలకు దూరంగా ఉన్న ప్రాంతాలను విడగొట్టి కొత్త వాటిలో కలిపారు. ఈ సమయంలో రాజకీయ అభ్యంతరాలు రాకుండా ఉండేందుకు నియోజకవర్గాల ప్రాంతాలు కొత్త వాటిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే ఇప్పుడు కొన్ని ఠాణాలకు పరిధి చాలా తక్కువ స్థాయిలో ఉందనే వాదన వినిపిస్తోంది. ఓ స్టేషన్‌కు చెందిన సిబ్బంది కేవలం బందోబస్తుకు మాత్రమే ఉపయోగపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని ఠాణాల్లో సిబ్బందికి ఒకే స్థాయిలో పని కల్పించేలా మరోసారి ప్రక్షాళన చేస్తే ఆశించిన ఫలితాలు వస్తాయని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. భవిష్యత్తులో మరోసారి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటూ పరిధులను మార్చాలని అనుకుంటున్నారు.

గతంలో అనేక అభ్యంతరాలు

ఫిలింనగర్, మధురానగర్, ఖైరతాబాద్, మాసబ్‌ట్యాంక్ పోలీసుస్టేషన్ల పరిధులను ముగ్గురు అధికారులు పర్యటనలు చేసి నిర్ధారించారు. నగరంపై వీరికి బాగా పట్టు ఉండటంతో ఉన్నతాధికారులు వారు ఎంపిక చేసిన ప్రాంతాలను కొత్త ఠాణాల్లో కలపాలని నిర్ణయించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన అప్పటి ప్రజాప్రతినిధులు నియోజకవర్గంలో ఉన్న ప్రాంతాలన్నీ ఒకటి లేదా రెండు ఠాణాల పరిధిలోకి వస్తే బాగుటుందని సూచించారు. వారి సూచనల మేరకు ఠాణాల రూపకల్పనలో కొంత ఆలస్యం జరిగింది. చివరకు మే 2023లో కొత్త ఠాణాలు ఏర్పడ్డాయి. అరకొర సదుపాయాలతో ఏర్పడినప్పటికీ ప్రస్తుతం పూర్తి స్థాయి సౌకర్యాలు ఏర్పడ్డాయి. అయితే, కొన్ని ఠాణాలకు పరిధి చాలా తక్కువ ఉందనే ఆరోపణల నేపథ్యంలో అధికారులు మరోసారి ప్రక్షాళన చేస్తే అన్ని ఠాణాలకు సరైన ప్రాధాన్యత ఇచ్చినట్టు అవుతుందని భావిస్తున్నారు.

తీసివేతలు.. కూడికలు

ఠాణాల ప్రక్షాళన కోసం మూడు రోజులు పశ్చిమ మండలం పోలీసులు భారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో ఫిలింనగర్ పోలీసు స్టేషన్ ప్రధానాంశంగా మారింది. ఫిలింనగర్ పరిధిలో ఓయూ కాలనీ, టోలిచౌకి, గొల్కొండ ప్రాంతాలతోపాటు జూబ్లీహిల్స్‌లోని పలు కాలనీ, ఫిలింనగర్ బస్తీలు, కాలనీలు వస్తాయి. ఈ ప్రక్రియ వల్ల గోల్కొండ స్టేషన్ పరిధి చిన్నగా మారిపోయింది. అంతే కాకుండా ఫిలింనగర్ స్టేషన్ దూరాభారంగా మారిందని స్థానికులు, ప్రజాప్రతినిధులు మొదటి నుంచి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతాలను టోలిచౌకి, గోల్కొండ వెళ్లే రోడ్డును తిరిగి గోల్కొండ పోలీసుస్టేషన్‌లో కలపాలని భావిస్తున్నారు.

- టోలిచౌకిలో కొత్త స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ కూడా వినిపిస్తోంది. అయితే, కొత్త ఠాణా వల్ల మరోసారి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఇక ఫిలింనగర్ హౌసింగ్ సొసైటీ ఎదురుగా ఉన్న రోడ్డును జూబ్లీహిల్స్ నుంచి ఫిలింనగర్‌కు మారిస్తే ఎలా ఉంటుందని కూడా చర్చిస్తున్నారు.
- ఇక మధురానగర్ ఠాణా పరిధి కూడా పెంచాలని అనుకుంటున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో ఉన్న కృష్ణానగర్‌ను మధురానగర్‌లో కలపాలని యోచిస్తున్నారు. ఇప్పటికే మధురానగర్ స్టేషన్ కేసుల విషయంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పోలీసుస్టేషన్లతో పోటీ పడుతోంది. ఈ తరుణంలో మధురానగర్ ఠాణా పరిధిని పెంచితే వచ్చే శాంతిభద్రతల సమస్యలపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు.
- ఖైరతాబాద్, మాసబ్‌ట్యాంక్ స్టేషన్ల పరిధిలో క్రైమ్ రేటుతో పాటు ఈ స్టేషన్ల పరిధి కూడా చాలా తక్కువ. ఈ నేపథ్యంలో వీటిలో ఏ ప్రాంతాలను కలిపితే బాగుంటుందానిపై కసరత్తు చేస్తున్నారు. సెంట్రల్ జోన్‌లో సైఫాబాద్ పోలీసుస్టేషన్ పరిధిని తగ్గించి ఖైరతాబాద్‌లో కలిపితే ఎలా ఉంటుందనే ప్రతిపాదన చేశారు. అయితే మౌలికంగా ఆయా ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

సిబ్బంది పనితీరుపైనా చర్చ..

కొత్త ఠాణాల్లో పోలీసింగ్ మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా పశ్చిమ మండలం పరిధిలోని కొత్త ఠాణాలపై తరుచూ అవినీతి ఆరోపణలు రావడంతో కింది స్థాయి సిబ్బంది సస్పెండ్ అయిన ఘటనలు కూడా అనేకం ఉన్నాయి. ఈ క్రమంలో ఠాణాల ప్రతిష్ఠ మసకబారకుండా ఉండేందుకు ఠాణా సిబ్బంది పనితీరును మరింత మెరుగుపర్చాలని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందనే దానిపై సుదీర్ఘ చర్చలు నిర్వహించారు. కొన్ని చోట్ల సిబ్బంది మార్పి లూప్‌లైన్‌లో పెడితే పరిస్థితి మెరుగుపడుతుందనే భావనకు వచ్చారు. అయితే ఎవరు ఉంటారు.. ఎంత మంది బదిలీ అవుతారనేది నగర పోలీసు కమిషనర్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా మధురానగర్, బోరబండ ఠాణాల సిబ్బంది పరితీరుపై గత కమిషనర్ పెదవి విరిచిన విషయం విదితమే.

ఆయన బదిలీ అయి ఉండకపోతే పంజాగుట్ట మాదిరిగా ఈ రెండు ఠాణాలు పూర్తి స్థాయిలో ప్రక్షాళన అయి ఉండేవనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే సీపీ సీవీ ఆనంద్ ఉన్న సిబ్బందితోనే నిర్మాణాత్మకంగా వ్యవహరించి పనితీరును మార్చాలనే భావనతో ఉన్నారు. ఏదీ ఏమైనా త్వరలో ఠాణాల స్వరూపం మారతాయనడంలో అతిశయోక్తి లేదు.

చురుగ్గా కుటుంబ సర్వే ఆన్‌లైన్ నమోదు

- ఖైరతాబాద్‌లో 50 శాతం.. జూబ్లీహిల్స్‌లో 44 శాతం పూర్తి



ఖైరతాబాద్ సర్కిల్ సర్వే వివరాలను ఆన్‌లైన్ చేస్తున్న దృశ్యం

ఖైరతాబాద్,డిసెంబరు11(ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ఖైరతాబాద్ సర్కిల్‌కు చెందిన వివరాలను లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాలలో ఆన్‌లైన్ చేస్తుండగా, జూబ్లీహిల్స్ సర్కిల్‌కు సంబంధించి షేక్‌పేటలోని నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో డేటా ఎంట్రీ చేస్తున్నారు. ఎన్యూమరేటర్లు సర్వే నిర్వహించగా.. వాటిని జంట సర్కిళ్లలో డేటా ఎంట్రీ ద్వారా ఆన్‌లైన్ చేసేందుకు ఏజెన్సీలకు అప్పగించారు. ఖైరతాబాద్ సర్కిల్‌లో 49 వేల ఇళ్లను గుర్తించగా, సొంతూర్లలో వివరాలు ఇచ్చిన వారు, ఇక్కడ ఇవ్వడానికి నిరాకరించిన వారు, తాళాలు వేసి ఉన్న ఇళ్ల వారిని మినహాయిస్తే 43500 ఇళ్లకు చెంది న వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా విద్యార్థులు

సర్కిల్ 18 (జూబ్లీహిల్స్) సర్కిల్‌లో మొత్తం 47, 484 ఇళ్లలో సర్వే చేయగా, అందులో ఇప్పటి వరకు 21500 ఇళ్లలోని వారి వివరాలను ఆన్‌లైన్ చేశామని అధికారులు తెలిపారు. ఈ సర్కిల్‌లో ప్రతిరోజూ 5 నుంచి 7 శాతం వరకు డేటా ఎంట్రీ జరుగుతోందన్నారు. కాగా అటు ఐఐఎంసీలో, ఇటు నారాయణ మ్మ ఇంజనీరింగ్ కాలేజీలో పనులు తీసుకున్న ఏజెన్సీలు చాలా మంది విద్యార్థులకే పనులను అప్పగించాయి. డేటా ఎంట్రీ పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, కొంత ఆలస్యమైనా తప్పులు లేకుండా వాటిని ఎంట్రీ చేయాలని సూచిస్తున్నారు. ఆపరేటర్లపై నిఘా ఉంటోందని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పనులకు అనుమతిస్తున్నామని అధికారులు తెలిపారు. కాగా.. పరీక్షలు దగ్గరపడుతుండటంతో కొందరు విద్యార్థులు ఈ విధులకు దూ రంగా ఉంటున్నట్లు తెలుస్తోంది.



భగవద్గీతకు పూజలు చేసిన హరే కృష్ణ మూవ్‌మెంట్ నిర్వాహకులు

ఘనంగా గీత జయంతి

బంజారాహిల్స్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12లోని స్వయంభు లక్ష్మీనర్సింహ(స్వర్ణ) దేవాలయంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో గీత జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గీతా పారాయణం నిర్వహించారు. మూవ్‌మెంట్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస మాట్లాడు తూ, శ్రీకృష్ణ పరమాత్ముడు 18 అధ్యాయాల్లో 700 శ్లోకాలు బోధించారన్నారు. ప్రతి రోజూ భగవద్గీత పఠనం చేస్తే మనిషి దిన దిన ప్రవర్తనలో మార్పు వస్తుందన్నారు.



రాజకీయ పార్టీ నాయకులతో సమావేశమైన ఈఆర్‌ఓ ప్రశాంతి

ఓట్ల తొలగింపు దరఖాస్తులను సరిచూసుకోండి

ఖైరతాబాద్,డిసెంబరు11(ఆంధ్రజ్యోతి): ఇటీవలే ఖైరతాబాద్ నియోజకవర్గంలో జరిగిన ప్రత్యేక డ్రైవ్‌లో వచ్చిన దరఖాస్తుల వివరాలను రాజకీయ పార్టీలకు అందించిన అధికారులు వాటిని సరిచూసుకోవాలని కోరారు. బుధవారం ఖైరతాబాద్ నియోజకవర్గ రాజకీయ పార్టీల నాయకుల సమావేశం ఈఆర్‌ఓ ప్రశాంతి కార్యాలయంలో జరిగింది. ముఖ్యంగా తొలగించాల్సిన ఓట్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నివేదిక ఇస్తే వారికి నోటీసులు అందిస్తామన్నారు. ఇందులో అధికారులు సాయి శ్రీనివాస్, ఎలక్షన్ శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నేత బాలాజీ గోస్వామి, బీఎస్పీ నేత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలతో బంగారు భవిష్యత్తు

పద్మారావునగర్,డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కళాశాల ఆవరణలో నిర్వహించే క్యాంపస్ సెలక్షన్స్, జాబ్ మేళాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెక్రెటరీ ఎ.పుల్లయ్య అన్నారు. పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో బుధవారం బోర్డ్ ఆఫ్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్ (దక్షిణ విభాగం) చెన్నై సంయుక్త ఆధ్వర్యంలో సెంట్రలైజ్‌డ్ అప్రెంటీస్‌షిప్ జాబ్ ఫెయిర్‌ను నిర్వహించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పల్లయ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇలాంటి జాబ్ మేళాలు, క్యాంపస్ సెలక్షన్స్ ద్వారా ఉన్నత పదవులు పొందటానికి ఎంతగానో సహాకరిస్తాయన్నారు. చెన్నై అసిస్టెంట్ డైరెక్టర్ పాల్ అడ్వర్డ్ మాట్లాడుతూ...ఆసక్తిగల విద్యార్థులను వివిధ పబ్లిక్, ప్రైవేటు సంస్థలలో అప్రెంటీస్‌షిప్, డిప్లొమా వంటి కోర్సులకు వివిధ స్క్రీనింగ్ టెస్టుల ద్వారా ఎన్నుకుంటామన్నారు. ఎంపికైనవారికి శిక్షణతో పాటుగా ఇంజనీరింగ్ విద్యార్థులకు రూ. 17,500, డిప్లొమా విద్యార్థులకు 12,500 స్టయిఫండ్ చెల్లిస్తామని, సబ్సిడీతో కూడిన భోజనం, ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తామన్నారు.



ఖైరతాబాద్‌లో సీవరేజ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు

అభివృద్ధిలో రాజీ పడం: ఎమ్మెల్యే దానం

ఖైరతాబాద్,డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని, ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు సుందరీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. బుధవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలో రూ.55 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఖైరతాబాద్ మారుతీనగర్‌లో రూ. 25 లక్షల విలువ గల సీవరేజ్ పైప్‌లైన్ పనులతో పాటు హిమాయత్‌నగర్‌లో రూ. 30 లక్షల విలువ గల సీవరేజ్ పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ, రాష్ట్రంలోనే కీలకమైన ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మొదట మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. దాంతో పాటు కోట్లాది రూపాయల ఖర్చుతో రహదారులు, సుందరీకరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో కేబీఆర్ పార్కు పరిసరాల్లో ప్రత్యేక రహదారులను నిర్మిస్తున్నామన్నారు. పార్కులతో పాటు అన్ని చౌరస్తాలను సుందరీకరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జలమండలి జీఎం జాన్ షరీఫ్, మేనేజర్ నదీం, మాజీ కార్పొరేటర్లు కృష్ణ యాదవ్, ఎస్కే షరీఫ్ నాయకులు మహేందర్‌బాబు, మహేష్‌యాదవ్, లక్ష్మణ్ యాదవ్, ప్రవీణ్ కుమార్, జి.కృష్ణయాదవ్, ప్రసాద్, విశాల్‌బాబు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం అందించాలి : సైబరాబాద్ సీపీ

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): క్రిమినల్ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశించారు. శంషాబాద్ డీసీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన క్రైం సమీక్ష సమావేశంలో పాల్గొన్న సీపీ ఈ సందర్భంగా అధికారులకు పలు సూచలను జారీ చేశారు. కేసుల తీవ్రతను బట్టి హత్య, హత్యాచారం, ఫోక్సో, డోపీడీ, స్నాచింగ్, మోసం, పెండింగ్ కేసులపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

కొడంగల్‌లో పశువైద్య కళాశాల భవన నిర్మాణానికి ఒప్పందం

రాజేంద్రనగర్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ పరిధిలో పశువైద్య కళాశాల భవనాల నిర్మాణానికి పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం అధికారులు రోడ్లు, భవనాల శాఖ అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని పశువైద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో ఈ ఒప్పందం జరిగింది. కళాశాల ముఖ్య భవనం, పశువైద్యశాల, బాలికలు, బాలుర వసతి గృహం తదితర భవనాలు నిర్మించనున్నారు. సుమారు 38 ఎకరాల విస్తీర్ణంలో రూ. 171 కోట్ల అంచనా వ్యయంతో వ్యవసాయ కళాశాల భవనాలు నిర్మిస్తామని పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వర్సిటీ ఉపకులపతి సబ్యసాచి ఘోష్ తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శరత్‌చంద్ర, ఎస్టేట్ ఆఫీసర్ చిన్ని ప్రీతమ్, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

87 ఏళ్ల రోగికి అరుదైన శస్త్రచికిత్స

- యశోద ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రమోద్‌కుమార్ వెల్లడి



బేగంపేట, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో 87 ఏళ్ల రోగికి అత్యాధునిక ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి జీవితాన్ని ప్రసాదించినట్లు ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ, రెండేళ్ల క్రితం తీవ్రమైన అయోర్టిక్ వాల్వ్ స్టెనోసిస్‌తో బాధపడుతున్న సుమన్‌రెడ్డి (87) అనే రోగికి సర్జికల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ చేయించుకోవాలని వైద్యులు సూచించారన్నారు. అయితే ఆమెకున్న ఇతర తీవ్ర ఆరోగ్య సమస్యలకారణంగా శస్త్ర చికిత్స ప్రమాదకరమని భావించామన్నారు. అయితే, 2024 జూన్‌లో ఆమెకు ఆరోగ్య సమస్యలు మరింత తీవ్రం కావడంతో జూన్ 17న ఆసుపత్రిలో చేర్చారన్నారు. పరీక్షల్లో ఆరోటిక్ వాల్వ్ స్టెనోసిస్ అని నిర్ధారణైందన్నారు. ఆమెకు ట్రాన్స్ కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ సరైన చికిత్సగా భావించామన్నారు. ఒక గంట సమ యం లోపులోనే శస్త్ర చికిత్సను విజయవతంగా పూర్తి చేశామన్నారు. శస్త్ర చికిత్స అనంతరం 48 గంటల తర్వాత రోగిని డిశ్చార్జ్ చేశామని, ప్రస్తుతం ఆమె రోజు వారీ కార్యకలాపాలను చేసుకోగలుగుతున్నారన్నారు. 'అయోర్టిక్ స్టెనోసిస్ చికిత్స స్వరూపాన్ని ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ మార్చిందన్నారు. బహుళ ఆరోగ్య సమస్యల్లో బాధపడుతున్న పెద్ద వయస్సు రోగులకు ఈ ప్రక్రియ విజయవంతమైందని డాక్టర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు.



ఈ నెల 14వ తేదీన సికింద్రాబాద్ కీస్ హైస్కూల్‌లో నిర్వహించనున్న 26వ వార్షిక మహాపడిపూజకు హాజరుకావాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను రాంగోపాల్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అతెల్లి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆహ్వానిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర భక్త బృందం సభ్యులు కోవూరి వెంకటేష్ గురుస్వామి, తేలుకుంట వెంకట్ నారాయణ గురుస్వామి

-(మారేడుపల్లి- ఆంధ్రజ్యోతి)



జీహెచ్ఎంసీ అధికారులు తొలగించిన ఫ్లెక్సీల వద్ద బీజేపీ నాయకులు

అధికారపక్షానికి తొత్తుగా మారిన అధికారులు

● మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక

సికింద్రాబాద్, డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ బేగంపేట సర్కిల్ అధికారులు అధికార కాంగ్రెస్‌పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ఆరోపించారు. సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్టాపన మహోత్సవంలో ఆమె పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ మహోత్సవం సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ, తాము బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని తెలిపారు. అయితే జీహెచ్ఎంసీ అధికారులు తమ బీజేపీ ఫ్లెక్సీలను తొలగించి కాంగ్రెస్ ఫ్లెక్సీల జోలికి పోలేదని ఆరోపించారు. స్థానిక శాసనసభ్యుడి ఒత్తిడిమేరకు ఇలాచేశారని, ఇది సిగ్గుచేటు చర్యగా ఆమె పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆమె వెల్లడించారు.



వెంకట్రావు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

బీఎస్ వెంకట్రావుకు ఘననివాళి

పద్మారావునగర్,డిసెంబరు11(ఆంధ్రజ్యోతి): నిజాం ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ మంత్రిగా కొనసాగిన బీ ఎస్ వెంకట్రావు 104వ జయంతి సందర్భంగా బోయగూడలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన వెంకట్రావు హైదరాబాద్ అంబేడ్కర్‌గా ఖ్యాతి చెందారని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వెంకట్రావు కుమారుడు బీఎస్ చంద్రమౌళి, సాయిబాబా ఆలయం మాజీ అధ్యక్షులు ఎం.గోపి, సత్యనారాయణ, రాజకుమార్, అంజిరెడ్డి, వెంకట్, వినోద్, శంకర్, నరేశ్ హాజరయ్యారు.



సనత్‌నగర్ రౌండ్ టేబుల్ పాఠశాలలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్న సాధూరాం కంటి ఆసుపత్రి వైద్యులు

కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ప్రశంసనీయం

అమీర్‌పేట, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో భాగంగా లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నిర్వాహకులు ఉచితంగా కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని సనత్‌నగర్ కార్పొరేటర్ లక్ష్మీ బాల్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని రౌండ్ టేబుల్ పాఠశాలలో బుధవారం సాధూరాం కంటి ఆసుపత్రి సౌజన్యంతో లైన్స్‌క్లబ్ జోన్-1 చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ లక్ష్మీ బాల్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. నగరంలో ప్రతి రోజూ పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం కారణంగా వయస్సుతో సంబంధం లేకుండా కంటి జబ్బులు విస్తరిస్తున్నాయని, వీటిని ఆదిలోనే అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్యాంపులో 306 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు, 51 మందికి కళ్ల అద్దాలను అందజేశారు. మరో ఏడుగురు విద్యార్థులకు ఆపరేషన్ అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో లైన్స్ 320ఎ జిల్లా గవర్నర్ డాక్టర్ కోటేశ్వర్ రావు, ఉమా శంకర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ తన్వీర్, రాజు, కైలాష్, పవన్ కుమార్, రజనీ, సునీతా, బన్సాల్, తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో పశువైద్య కళాశాల భవనాల నిర్మాణానికి ఒప్పందం చేసుకుంటున్న పశువైద్య విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వీసీ ఘోష్, రోడ్లు భవనాల శాఖ అధికారులు

కొడంగల్‌లో పశువైద్య కళాశాల ఏర్పాటు

రాజేంద్రనగర్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ పరిధిలో పశువైద్య కళాశాల భవనాల నిర్మాణానికి పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం అధికారులు రోడ్లు, భవనాల శాఖ అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. బుధవారం బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలోని పశువైద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో ఈ ఒప్పందం జరిగింది. కళాశాల ముఖ్య భవనం, పశువైద్యశాల, బాలికలు, బాలుర వసతి గృహం తదితర భవనాలు నిర్మించనున్నారు. సుమారు 38 ఎకరాల విస్తీర్ణంలో రూ. 171 కోట్ల అంచనా వ్యయంతో వ్యవసాయ కళాశాల భవనాలు నిర్మిస్తామని పశుసంవర్థక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వర్సిటీ ఉపకులపతి సవ్యసాచి ఘోష్ తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శరత్‌చంద్ర, ఎస్టేట్ ఆఫీసర్ ప్రొఫెసర్ చిన్ని ప్రీతమ్, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ బి.రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ వసంతనాయకులు పాల్గొన్నారు.

ఆటలాడేదెట్లా?

● పిచ్చి మొక్కలు, చెత్తా చెదారంతో చిల్డ్రన్స్ పార్క్

● అపరిశుభ్రతకు నిలయంగా మారిన నెహ్రూనగర్ పార్క్



మారేడుపల్లి నెహ్రూనగర్ పార్క్ ఆవరణలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్

మారేడుపల్లి, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): చిన్నారులు ఆటాడుకునేందుకు ఏర్పాటు చేసిన మోండా డివిజన్ పరిధిలోని మారేడుపల్లి నెహ్రూనగర్ పార్క్ ఆవరణలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ అపరిశుభ్రతకు నిలయంగా మారింది. పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో దోమలు, దుర్వాసనతో నిండిపోయింది. ఆట పరికరాలు ఉన్నప్పటికీ వాటి చుట్టూ అపరిశుభ్రత నెలకొని ఉండడంతో క్రమంగా నిరుపయోగంగా మారుతోంది. మారేడుపల్లి చుట్టూ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఆడుకునేందుకు వీలు లేకుండా మారింది. జంగల్‌గా మారడంతో ఇతర ప్రాంతాల నుండి వచ్చే వ్యక్తులు మూత్ర విసర్జన, మద్యం, సిగరెట్లు తాగడం వంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీంతో మారేడుపల్లి రెసిడెన్షియల్ కాలనీవాసులు, నెహ్రూనగర్‌కు వచ్చే సందర్శకులు వ్యాయామం చేసుకునేందుకు వచ్చే సీనియర్ సిటిజన్స్‌కు ఇబ్బందికరంగా మారింది. జీహెచ్ఎంసీ, శానిటేషన్ ఉన్నతాధికారులు చిల్డ్రన్స్ పార్క్‌ను పర్యవేక్షించి, పూర్తిస్థాయి చిల్డ్రన్స్ క్రీడామైదానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. వెంటనే అధికారులు పిచ్చి మొక్కలను తొలగించి, పారిశుధ్య నిర్వహణకు క్రిమిసంహారక మందులుచ ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టవలసి ఉంది.

ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి తీసుకెళ్లాం

చిల్డ్రన్స్ పార్క్ విషయం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి తీసుకెళ్లాం. వెంటనే ఆయన స్పందించి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య దృష్టికి తీసుకెళ్లారు. పార్క్‌లో సకల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే పార్కు గేటును గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లిపోయారని, పార్కు ఆవరణలో వాటర్‌ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యేను కోరాం. పార్కు, క్రీడామైదానంలోని సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

- హనుమంతు యాదవ్,
మారేడుపల్లి నెహ్రూనగర్ పార్క్
డెవలప్‌మెంట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్

సుష్మాస్వరాజ్ లేకుంటే తెలంగాణ వచ్చేదే కాదు

● బీజేపీ నాయకుడు రామచంద్రరావు



సీతాఫల్‌మండిలో నిర్వహించిన సభలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, బీజేపీ నాయకులు

బౌద్ధనగర్, డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో ఆనాడు కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ లేకుంటే తెలంగాణానే రాకపోయేదని మాజీ ఎమ్మెల్సీ బీజేపీ సీనియర్ నాయకుడు రామచంద్రరావు అన్నారు. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు 6 అబద్ధాలు, 66 మోసాలు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బుధవారం రాత్రి సీతాఫల్‌మండి అంబేడ్కర్ విగ్రహం వద్ద మహాకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సోనియాగాంధీయే తెలంగాణను ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ వాళ్లు, కేసీఆర్ తెచ్చాడని బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటున్నారని, ఆనాడు పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందడం కోసం కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ పూర్తిమద్దతుతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమయ్యిందని తెలిపారు. రెండుసార్లు బీఆర్ఎస్‌కు, ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ప్రజలు మోసపోయారని కానీ మార్పు కావాలంటే ఈసారి ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 66 మోసాల పేరుతో ముద్రించిన కరపత్రాలతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహాకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవిప్రసాద్‌గౌడ్, కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, కనకట్లహరి,ముఖ్యనాయకులు ప్రభుగుప్తా, మేకల కీర్తి, మద్దెర్ల శ్యాంసుందర్, రాము వర్మ, శారదామల్లేష్, భాస్కరగిరి, కన్నాబిరామ్, ప్రకాశ్‌గౌడ్, అనిత, హన్మంతు, సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు పాల్గొన్నారు.



పుస్తక దాతలు భగీరథి, పద్మావతిలతో పాఠశాల హెచ్ఎం.కోటేశ్వరరావు

ప్రభుత్వ పాఠశాలకు విలువైన పుస్తకాలు

పద్మారావునగర్,డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి): పేద మధ్యతరగతికి చెందిన విద్యార్థులు విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలకు విలువైన పుస్తకాలను అందించాలన్నదే తమ ఉదేశమని భగీరధి, పద్మావతి పేర్కొన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి బోయగూడలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... సమారు రూ.50 వేల విలువైన ఏ టు జెడ్ ఎన్‌సైక్లోపీడియా వంటి పుస్తకాలను ప్రభుత్వ పాఠశాల గ్రంథాలయానికి అందజేయడం అభినందనీయమని కొనియాడారు.

జాబ్ మేళాతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

● తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ పుల్లయ్య





కార్యక్రమంలో పుల్లయ్య, పాల్ అడ్వర్డ్‌లతో కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, పరీక్షకు హాజరైన విద్యార్థులు

పద్మారావునగర్,డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కళాశాల ఆవరణలో నిర్వహించే క్యాంపస్ సెలక్షన్స్ జాబ్ మేళాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ పుల్లయ్య అన్నారు. పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో బుధవారం బోర్డ్ ఆఫ్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్ (దక్షిణ విభాగం) చెన్నై సంయుక్త ఆధ్వర్యంలో సెంట్రలైజ్‌డ్ అప్రెంటీస్‌షిప్ జాబ్ ఫెయిర్ నిర్వహించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇలాంటి జాబ్ మేళాలు, క్యాంపస్ సెలక్షన్స్ ద్వారా ఉన్నత పదవులు పొందటానికి ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. చెన్నై అసిస్టెంట్ డెరెక్టర్ పాల్ అడ్వర్డ్ మాట్లాడుతూ...ఆసక్తిగల విద్యార్థులను వివిధ పబ్లిక్, ప్రైవేటు సంస్థలలో అప్రెంటీస్‌షిప్, డిప్లొమా వంటి కోర్సులకు వివిధ స్క్రీనింగ్ టెస్టుల ద్వారా ఎన్నుకుంటామన్నారు. ఎంపికైన వారికి శిక్షణతో పాటుగా ఇంజనీరింగ్ విద్యార్థులకు రూ. 17,500, డిప్లొమా విద్యార్థులకు 12,500 స్టయిపండ్ చెల్లిస్తామని సబ్సిడీతో కూడిన భోజనం, ఉచిత ప్రయాణ సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్స్‌పాల్ డా.ఎన్.హేమలత మాట్లాడుతూ...భవిష్యత్‌లో విద్యార్థులు ఉన్నత పదవులలో రాణించటానికి ఈ అప్రెంటీస్‌షిప్, డిప్లొమాలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. మేళాలో హైదరాబాద్‌తో పాటు చుట్టు పక్కల జిల్లాలకు చెందిన బీడీఎల్, బీహెచ్ఈఎల్, ఉషాకిరణ్ మూవీస్, బీఈ, డాక్టర్ రెడ్డీస్ లాబ్స్, కున్ యునైటెడ్, అపర్ణ కన్‌స్ట్రక్షన్స్, మైహోమ్ వంటి 27 ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు విద్యార్థులకు రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి సెలెక్ట్ చేశారు. స్క్రీనింగ్ పరీక్షల అనంతరం 40 మంది విద్యార్థులను ఎంపికచేశారు.

నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ దొందూదొందే

● కంటోన్మెంట్ సభ్యుడు రామకృష్ణ



రోడ్డు నిర్మాణపనులను ప్రారంభించిన కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ

సికింద్రాబాద్, డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి): నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ ప్రజలను మోసగిస్తూనే ఉన్నాయని కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జే.రామకృష్ణ అన్నారు. బుధవారం కంటోన్మెంట్ ఇందిరమ్మనగర్‌లో పర్యటించిన ఆయన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అంతకు ముందు స్థానికులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు తాగునీటి విషయంలో సరిపడా తాగునీరు ఇవ్వాలని రామకృష్ణను కోరారు. అందుకు స్పందించిన రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ అవసరం ఉన్నన్ని ప్రాంతాలకు నీరు సరఫరా చేయకపోవటం వలన ప్రజలకు పూర్తిస్థాయిలో నీళ్లు ఇవ్వలేకపోతున్నామని అన్నారు. ఒక పక్క కంటోన్మెంట్‌లో సరిపడా నీళ్లు రావటంలేదని ప్రజలు నిత్యం గోడును వెళ్లబోసుకుంటుంటే మరోపక్క కాంగ్రెస్ ఇంచార్జి మంత్రి, నాయకులు సరిపడా నీళ్లు అందిస్తున్నామని ఏ సమస్య లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. బీజేపీ నాయకుల పోరాటానికి తలొగ్గి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత నీటిని అందించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇకనైనా ఫ్యాషన్ షోలు చేయటం మానుకొని కంటోన్మెంట్ ప్రజలకు సరిపడా నీళ్లు అందిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. లేని పక్షంలో కంటోన్మెంట్ ప్రజల తరఫున పోరాటం చేసి ప్రజలకు నీళ్లు అందించే బాధ్యత బీజేపీ తీసుకుంటుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో వార్డు2 బీజేపీ అధ్యక్షుడు మాదరపు అశోక్, నాయకులు జయ యాదవ్, మమతా, రేఖ, ప్రశాంత్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

ఆమెకు నాలుగుసార్లు అబార్షన్..

● ఐదోసారి నిలబెట్టిన కిమ్స్ వైద్యులు

● 27 ఏళ్ల యువతికి బాసట



వైద్యురాలితో శిశువు తల్లిదండ్రులు

రాంగోపాల్‌పేట్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఆ దంపతులు చాలా కాలంగా తమ ఇంట్లో ఒక బుజ్జాయి పొరాడుతుంటే చూడాలని కలలు గన్నారు. కానీ విధి వారిని వేరేలా చూసింది. ఆమెకు ఒకసారి కాదు.. ఏకంగా నాలుగుసార్లు గర్భస్రావం అయ్యింది. ఆమె గర్భసంచి చాలా బలహీనంగా ఉండడంతో గర్భస్థశిశువును మోయగలిగే పరిస్థితి లేదు. ఇలాంటి యువతికి గర్భంతో ఉండగానే అత్యంత ఆధునిక పద్ధతిలో గర్భసంచికి లాప్రోస్కోపిక్ పద్ధతిలో కుట్లువేసి, ఆమె గర్భాన్ని నిలబెట్టి పండంటి బాబును ఆ దంపతుల చేతుల్లో పెట్టారు కిమ్స్ ఆస్పత్రి వైద్యులు. ఇందుకు సంబంధించిన వివరాలను కిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్టు, లాప్రోస్కోపిక్ సర్జన్ చీపురపల్లి వసుంధర తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన 27 ఏళ్ల యువతికి ఇప్పటికే నాలుగుసార్లు గర్భస్రావం జరిగింది. గర్భసంచి బలహీనంగా ఉండడం వల్లే ఇలా జరిగిందని గుర్తించి, ముందే తమని సంప్రదిస్తే సమస్యను సరిచేయవచ్చని చెప్పినప్పటికీ ఆ యువతి గర్భవతి అయ్యాక 9 వారాల సమయంలో తమను సంప్రదించారన్నారు. కానీ 12 వారాల వరకు గర్భసంచిని ముట్టుకోవడానికి కుదరకపోవడంతో అప్పటి వరకు ఆగి తర్వాత లాప్రోస్కోపిక్ పద్ధతిలో గర్భసంచి పైభాగంలో కుట్టు వేశామని, దీనివల్ల తమకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి 9 నెలలు నిండాక సిజేరియన్ పద్ధతిలో ప్రసవం చేశామని తెలిపారు. తిరిగి ఆమె గర్భం దాల్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని, పండంటి బాబు పుట్టడంతో ఆ తల్లిదండ్రుల సంతోషానికి అవధుల్లేవని డాక్టర్లు వివరించారు.

కదిలే రైలు నుండి పడి యువకుడు మృతి



అడ్డగుట్ట, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కదిలే రైలులో నుండి పడిపోయిన ఓ యువకుడు మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. కానిస్టేబుల్ శ్రీనివాస్, రైల్వేపోలీసుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా జగన్నాథపురంకు చెందిన లింగమూర్తి(26) ఈనెల పదోతేదీన విశాఖపట్నం నుండి ముంబయికు వెళ్లే ట్రైన్‌లో ప్రయాణిస్తున్నాడు. 12:40 సమయంలో రైలు మౌలాలీ స్టేషన్ రెండో ప్లాట్‌ఫామ్‌కు వచ్చింది. డోర్ వద్ద నిల్చున్న లింగమూర్తి ట్రైన్ కుదుపునకు ప్లాట్‌ఫామ్, పట్టాలమధ్య పడిపోయాడు. తీవ్రగాయాలైన లింగమూర్తిని 108లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే లింగమూర్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై లైంగిక దాడి: కేసు నమోదు

బంజారాహిల్స్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో మైనర్‌పై లైంగిక దాడి చేసిన యువకుడిపై కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ పోలీసుస్టేషన్ పరిధిలో నివాసముండే దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె (15) పదో తరగతి చదువుతోంది. కాగా ఇంటి యజమాని కుమారుడు హబీబ్ ప్రేమిస్తున్నానంటూ బాలికకు మాయమాటలు చెప్పేవాడు. విషయం తెలుసుకున్న హబీబ్ తల్లి హెచ్చరించింది. దీంతో కొద్ది రోజులు బాలికకు దూరంగా ఉన్న అతడు వారం నుంచి తిరిగి మాట్లాడడం మొదలు పెట్టాడు. ఈ నెల 10వ తేదీ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికను గదిలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం గమనించిన బాలిక తల్లి హబీబ్‌ను నిలదీసేలోగా అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులకు సత్వర న్యాయం అందించాలి

● సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): క్రిమినల్ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషిచేయాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశించారు. శంషాబాద్ డీసీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన క్రైం సమీక్ష సమావేశంలో పాల్గొన్న సీపీ ఈ సందర్భంగా అధికారులకు పలు సూచలను జారీ చేశారు. కేసుల తీవ్రతను బట్టి హత్య, హత్యాచారం, పోక్సో, దోపిడీ, స్నాచింగ్, మోసం, పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.



విద్యార్థులకు చలికోట్లను అందజేసిన ఐటీ ఉద్యోగులు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చలికోట్ల పంపిణీ

బోరబండ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రభాత్ నగర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు 600 మందికి ఐటీ ఉద్యోగులు చలికోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ మండల ప్రైమరీ ఉపవిద్యాశాఖధికారి శ్రావన్‌కుమార్ మాట్లాడుతూ, సర్కార్ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యారులను దాతలు పలు విధాలుగా ఆదుకోవడం అభినందనీయమన్నారు.



నగర గ్రంథాలయ చైర్మన్ ఉపేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రంథపాలకుడు శ్రీనివాస్

నగర గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌కు సత్కారం

బోరబండ, డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డిని హైదరాబాద్ నగర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం యూనిట్ సంయుక్త ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బందితో కలిసి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రహమత్ నగర్ గ్రంథాలయంలో పాఠకులకు అందుబాటులో ఉంచిన వివిధ పుస్తకాల గురించి చైర్మన్‌కు వివరించారు.